# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి పలు పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



హుజూర్‌నగర్ : పార్టీలో చేరిన నగర పంచాయతీ మాజీ చైర్మన్ వెంకయ్య, కౌన్సిలర్ వీరయ్యతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 2 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. గురువారం హుజూర్‌నగర్ నగర్ పంచాయతీ మాజీ చైర్మన్ జక్కుల వెంకయ్య, 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్యతో పాటు కాంగ్రెస్‌కు చెందిన 60 కుటుంబాలు అలాగే మేళ్లచెర్వు, పాలకవీడు మండలాలకు చెందిన బీజేపీ నాయకులు గొంగరెడ్డి శేసిరెడ్డి, ధరావత్ బాల్ సన్‌నాయక్, పద్మావతిరెడ్డి, గోపిరెడ్డి, పల్లె కోటమ్మ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరిని ఎమ్మెల్యే పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు సంతలో గొర్ల మాదిరిగా నాయకులను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ఎవరూ ఎటు పోయినా బీఆర్ఎస్ వెంటే ప్రజలు ఉన్నారన్నారు. హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి , కౌన్సిలర్ గురువయ్య, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు బెల్లకొండ అమర్, నగేశ్ రాథోడ్, దొడ్డ నరసింహారావు, శంకర్ పాల్గొన్నారు.

### సీతారాముడికి శానంపూడి దంపతుల పూజలు..

దొండపాడు గ్రామంలో సీతారామచంద్రస్వామి వారిని సతీ సమేతంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సహస్రనామ గణపతి పూజలో పాల్గొని హోమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### వజినేపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం..

వజినేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు.

### పలు కుటుంబాలకు పరామర్శ..

వజినేపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దంతాల గురువయ్య, అలాగే అనారోగ్యంతో చనిపోయిన నెల్లూరు సైదులు సతీమణి సత్యావతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ సైదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు, నాయకులు రవి, తిరుపతి, కిరణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు

చింతలపాలెం, నవంబర్ 2 : అభివృద్ధికి అండగా ఉండేందుకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దొండపాడు గ్రామంలోని పలు వార్డులకు చెందిన 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వారందరినీ ఎమ్మెల్యే సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి నాయకుడిని, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పోటు చిన బచ్చయ్య, పొల్లా కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, మార్తాల సైదులు, కోటిరెడ్డి, లింగప్రసాద్, పెద బచ్చయ్య, నాగరాజు, మోహన్‌రెడ్డి, కృష్ణయ్య, వీరాంజనేయరెడ్డి, అచ్చిరెడ్డి, లోకేశ్వర్‌రావు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కొత్తమద్ది వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సైదిరెడ్డి, నాయకులు, వెంకటరంగారెడ్డి, శేషు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- హుజూర్‌నగర్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ

నేరేడుచర్ల, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో హుజూర్‌నగర్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అందులో హుజూర్‌నగర్ నియోజక వర్గం(89) రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్‌లకు ప్రత్యేక గదులు, సిబ్బందిని కేటాయించారు. రిటర్నింగ్ అధికారిగా ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి, నోడల్ అధికారిగా అడిషనల్ ఎస్పీ మేకల నాగేశ్వర్‌రావు వ్యవహరించనున్నారు. ఏదేని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి అయితే ఆ నియోజక వర్గ పౌరుడు ప్రతిపాదించి సంతకం చేస్తే సరిపోతుంది. ఇండిపెండెంట్ అభ్యర్థి అయితే 10 మంది పౌరులు ప్రతిపాదించి సంతకం చేయాల్సి ఉంటుంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు డిపాజిట్లు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, బీసీ, జనరల్ అభ్యర్థులైతే రూ.10 వేల చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కార్యాలయం నుంచి నామినేషన్ పత్రం పొందాల్సి ఉంటుంది. రూ.40 లక్షల లోపే ఎన్నికల ఖర్చులు ఉండాలని సూచించారు. నామినేషన్ పత్రాలతో పాటు అఫడివిట్లు, ఎన్నికల ఖర్చుల పత్రాలను సమర్పించాలి.

### నామినేషన్ ఏర్పాట్ల పరిశీలన

హుజూర్‌నగర్, నవంబర్ 2 : హుజూర్‌నగర్‌లోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కార్యాలయాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల పనితీరు, బారికేడ్ల ఏర్పాట్లు, బందోబస్తు వివరాలను హుజూర్‌నగర్ ఆర్ఓ జగదీశ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణను సమర్థవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి

నేరేడుచర్ల, నవంబర్ 2 : మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ స్థానిక కార్యాలయంలో ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మైనారిటీ గురుకుల పాఠశాలలు, షాదీ ముబారక్‌తో పాటు ఈద్గాలకు స్థలం కేటాయింపు, ఖబరస్తాన్‌లకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ మండల కన్వీనర్‌గా ఎండీ హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేశ్‌బాబు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మైనారిటీ నాయకులు అప్సర్, జానీ, సైదా, సైదులు, లతీఫ్, రియాజు, ఖాసీం, యూనస్, ఖదీర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED BDS DOCTORS
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

WANTED
★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

BUSINESS OFFER
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

PLOT FOR SALE
★ DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి–నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

## భక్తి శ్రద్ధలతో ఆత్మల పండుగ



సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మఠంపల్లి, నవంబర్ 2 : మండల వ్యాప్త చర్చిల్లో ఆత్మల పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో శుభవార్త దేవాలయంలో విచారణ గురువు ఫాదర్ మార్టిన్ పసల మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం నవంబర్ 2న పెద్దల దినంగా వారి ఆత్మల పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జర్మనీకి చెందిన ఫాదర్ ఎర్రంరెడ్డి రజినీరెడ్డి, క్రైస్తవ మత పెద్దలు ఆదూరి కిశోర్‌రెడ్డి, గోపు రాయపురెడ్డి, శుభవార్త దేవాలయ అధ్యక్షుడు జయభారత్ రెడ్డి, గాదె లూర్దుమారెడ్డి, గోపు బాలరెడ్డి, గాలి చిన్నపురెడ్డి, ఫాదర్లు, సిస్టర్లు పాల్గొన్నారు.

## ఎస్టీయూ మండల నూతన కమిటీ

గరిడేపల్లి, నవంబర్ 2 : ఎస్టీయూ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వర్‌రావు గురువారం తెలిపారు. కమిటీ మండలాధ్యక్షుడిగా సత్తూరి భిక్షం, ప్రధాన కార్యదర్శిగా గొర్రె నాగరాజు, జిల్లా కౌన్సిలర్‌గా పాలూరి అంజయ్య, ఆర్థిక కార్యదర్శిగా బెక్కం రాంబాబుతో పాటు మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

## సీతారామచంద్ర విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు

గరిడేపల్లి, నవంబర్ 2 : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కీత కోటయ్య, కనకమ్మ దంపతులు, గ్రామస్తుల సహకారంతో కొత్తగా నిర్మించిన సీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు, ధ్వజ స్తంభం, శిఖరముల ప్రతిష్ఠోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితులు వివిధ రకాల పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అర్చకులు, మాలాధారులు, మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి : బసవయ్య

మేళ్లచెర్వు, నవంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య అన్నారు. గురువారం మండలంలోని రామాపురం గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీ సభ్యులు తమకు కేటాయించిన వార్డుల్లో గడప గడపకూ ప్రచారం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టె నరసింహారావు పాల్గొన్నారు.

## లోడర్ ఢీకొని వ్యక్తి మృతి

మేళ్లచెర్వు, నవంబర్ 2 : లోడర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానిక కీర్తి సిమెంట్ పరిశ్రమలో గురువారం జరిగింది. ఎస్ఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పరిశ్రమలో పనిచేసే మన్నె సుబ్బారావు(58) అనే వ్యక్తి గురువారం ఉదయం కోల్‌మిల్ ఏరియాలో పని చేస్తున్నాడు. ఆ సమయంలో భూక్యా నగేశ్ అనే వ్యక్తి లోడర్‌ను అజాగ్రత్తగా నడిపి సుబ్బారావును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన సుబ్బారావును చికిత్స కోసం దవఖానాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. సుబ్బారావు కోడలు సాయిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.